క్లుప్తంగా

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

బొమ్మలరామారం : ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని వైఎస్సార్ టీపీ జిల్లా ఉపాధ్యక్షుడు సుర్వీ వెంకటేష్ గౌడ్ అన్నారు. మండలంలోని మైలారం గ్రామంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో లక్ష్మయ్య, యాదయ్య, ఎల్లయ్య, వెంకటేషం, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని విశ్వభారతి ఉన్నత పాఠశాలలో చదువుకున్న పదవ తరగతి పూర్వ విద్యార్థుల మహా సమ్మేళనానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఈ నెల 12న నిర్వహించనున్న మహా సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని అన్నారు. కార్యక్రమంలో కన్వీనర్లు కోమటి మత్స్యగిరి, పురుగుల శ్రీను, చౌల్లేటి నరేష్, శ్రవణ్, అక్బర్, ప్రభు, సోమేష్, నాగరాజు, రవి, గోపి, రమేష్, ఇంద్రజ్యోతి, మాధవి, సువర్ణ, రమేష్, నర్సిరెడ్డి, శ్రీకాంత్, ప్రవీణ్, కరుణాకర్, కార్తీక్, సందీప్, నాగరాజు, భాస్కర్, శంకర్, చంద్రశేఖర్, సోమన్న పాల్గొన్నారు.

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి



బహుమతులు అందజేస్తున్న శివశంకర్

సంస్థాన్ నారాయణపురం: క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని ఆసరా ఫౌండేషన్ చైర్మన్, మాజీ జెడ్పీటీసీ బొల్ల శివశంకర్ అన్నారు. మండలంలోని పుట్టపాక గ్రామంలో సీఎం కేసీఆర్ జన్మదిన పురస్కరించుకుని నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బుధవారం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సామల భాస్కర్ , సీనియర్ పాత్రికేయులు మర్రి మహేందర్‌రెడ్డి, నరేష్ తదితరులు ఉన్నారు.

మహిళా రైతులను ప్రభుత్వం గుర్తించాలి

తుర్కపల్లి: మహిళా రైతులను ప్రభుత్వం గుర్తించాలని ఎంపీపీ భూక్య సుశీలరవీందర్ నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని వాసాలమర్రి గ్రామంలో అరణ్‌తేజ్ వ్యవసాయ క్షేత్రంలో చిరుధాన్యాల సాగుపై పిలుపు స్వచ్ఛంద సంస్థ, స్వరభారతి మాక్స్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయం రంగంలో అత్యధికంగా మహిళలు పనిచేస్తున్న మహిళ రైతులకు గుర్తింపు లేదన్నారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి సర్పంచ్ పడాల వనితశ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యులు బోరెడ్డి వనజహన్మంత్‌రెడ్డి, కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు ఐనాల చైతన్యమహేందర్‌రెడ్డి, పిలుపు సంస్థ డైరెక్టర్ అమరేందర్‌రెడ్డి, పిలుపు వ్యవస్థాపకులు జనార్దన్, క్రిష్ణ, మంగమ్మ, కరుణాకర్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

178 మంది కార్మికులకు వైద్యపరీక్షలు



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

బీబీనగర్: మండల కేంద్రంలోని ఎయిమ్స్ వైద్య కళాశాల ప్రాంగణంలో పనులు చేస్తున్న ఎన్‌సీసీ భవన నిర్మాణ కార్మికులకు బుధవారం 52వ జాతీయ భద్రతా వారోత్సవాలను పురస్కరించుకుని మొబైల్ మెడికల్ యూనిట్ ద్వారా వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 178మంది కార్మికులకు వివిధ రకాల వైద్య పరీక్షలను చేసి మందులు అందజేశారు. కార్యక్రమంలో ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా, మెడికల్ సూపరింటెండెంట్ నీరజ్ అగర్వాల్, నోడల్ అధికారులు రష్మీకుందాపూర్, పవన్‌కుమార్‌రెడ్డి, హెచ్‌ఐటీఈఎస్ డిప్యూటీ వైస్ ప్రెసిడెంట్ వేల్మురుగన్, భూషణ్,బాలాజీ, శివరాం, శ్రీకాంత్, గోపికృష్ణ, రెమ్య, సాయి ప్రసాద్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

బొమ్మలరామారం : మండలంలోని నాగినేనిపల్లిలోని ప్రాథమిక పాఠశాలలో మన ఊరు -మన బడి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులకు బుధవారం సర్పంచ్ బట్కిరు బీరప్ప శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఇప్పల పల్లి మహేందర్ ఉన్నారు.

కాంగ్రెస్ మండల కోర్ కమిటీ నియామకం

భువనగిరి : కాంగ్రెస్ మండల కోర్ కమిటిని బుధవారం డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు. కోర్ కమిటీ సభ్యులుగా గడ్డమీది వీరస్వామి(ఎంపీటీసీ బోల్లేపల్లి), ఎలిమినేటి కృష్ణారెడ్డి(సర్పంచ్, వడపర్తి), మట్ట శంకర్‌బాబు(నందనం), గుగులోతు గోవర్ధన్(ఎంపీటీసీ, సూరేపల్లి), కృష్ణ(బండ సోమారం), పాశం శివానంద్(ఎంపీటీసీ, కూనూరు), ఎల్లంల జంగయ్య(నమాత్‌పల్లి), విఠల్ వెంకటేశం(ఉప సర్పంచ్, అనంతా రం), మైలారం వెంకటేశం(ఉపసర్పంచ్ అనాజీపురం),చిక్కుల వెంకటేశం(బస్వాపురం), వల్లందాసు ఆదినారాయణ(చందుపట్ల)లను నియమించినట్లు తెలిపారు.

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి



ఆలేరురూరల్ : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొంగిడి సునీత



రామన్నపేట: చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



భువనగిరిటౌన్ : మహిళా కౌన్సిలర్లకు పాదాభివందనం చేస్తున్న చైర్మన్ ఆంజనేయులు



యాదగిరిగుట్ట : కేక్ కట్ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సుధా, కౌన్సిలర్లు



భూదాన్‌పోచంపల్లి : కౌన్సిలర్లు, పారిశుద్ధ్య కార్మికులకు సన్మానిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్



భువనగిరిటౌన్ : మహిళలను సన్మానిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



తుర్కపల్లి : వీరారెడ్డిపల్లిలో కేక్ కట్ చేస్తున్న మహిళలు



మోటకొండూర్: కేక్ కట్ చేస్తున్న గురుకుల పాఠశాల ఉపాధ్యాయినులు

ఆలేరురూరల్ : మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ఇండోర్ స్టేడియంలో బుధవారం హీల్ స్వచ్ఛంద సంస్థ, మాగ్నస్ డయాగ్నొస్టిక్ సంయుక్త ఆధ్వర్యంలో మహిళలకు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అనురాధ, మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, వైస్ చైర్మన్ మాధవివెంకటేష్, చంద్రకళ, సోలపురం అరుణ, సీస మహేశ్వరి, పుట్ట మల్లేషం, దాసి సంతోష్, మొరిగాడి వెంకటేష్, బాలస్వామి, బేతి రాములు తదితరులు పాల్గొన్నారు.

మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

రామన్నపేట : మహిళల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ప్రపంచ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధశాఖల ప్రభుత్వ మహిళా ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులను సన్మానించారు. మహిళాసంఘాలకు రూ 3.50కోట్ల వడ్డీ బకాయి చెల్లింపు చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీ, జెడ్పీటీసీ పున్న లక్ష్మీ, మార్కెట్ చైర్మన్ కూనపురి కవిత, సర్పంచ్‌లు అంతటి పద్మ, పోలగోని అండాలు, నీల జయమ్మ, కడమంచి సంధ్య, ముత్యాల సుజాత, ధర్నె రాణి, కాల్య యామిని, ఎంపీటీసీలు గోగు పద్మ, ఏనుగు పుష్ప, గాదె పారిజాత, ఎంపీడీఓ గాదె జలేందర్‌రెడ్డి, ఎపీఓ వెంకన్న, పీఏసీఎస్‌చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కమ్ముంపాటి శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గుత్తా నర్సింహారెడ్డి, బీఆర్‌ఎస్ మండలపార్టీ అధ్యక్ష కార్యదర్శులు మందడి ఉదయ్‌రెడ్డి, పోచబోయిన మల్లేశం, మహిళావిభాగం అధ్యక్షురాలు బాలమణి, కార్యదర్శి బి.కోటమ్మ పాల్గొన్నారు. మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. మహిళా ఉపాధ్యాయులను రామన్నపేట సర్పంచ్ గోదాసు శిరీష ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ ఆస్పత్రిలోని ఉద్యోగులకు, గ్రామపంచాయతీ సిబ్బందికి ఉద్దీపణ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం సమకూర్చిన గిఫ్టులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు లెంకల జ్యోతీ, కొమ్ము సుస్మిత, ఎటెల్లి సునీత, మాజీ ఎంపీటీసీ రోజ పాల్గొన్నారు.

భువనగిరి : పట్టణంలోని రూరల్ పోలీస్ స్టేషన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. మహిళా కానిస్టేబుళ్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటయ్య, ఎస్సైలు రాఘవేందర్‌గౌడ్, ఎస్సై సైదులు, మహిళా కానిస్టేబుళ్లు అనూష, ధనలక్ష్మీ ఉన్నారు. అలాగే పట్టణంలోని కాచరాజు మినీ హాల్‌లో టీపీటీఆర్‌పీఏ జిల్లా సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రమేష్‌బాబు, బాలరాజు, కాచరాజు జయప్రకాష్, పోలి శంకర్‌రెడ్డి, మల్లేశం, భాస్కర్‌రెడ్డి, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా కౌన్సిలర్లను మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు పూలమాల వేసి శాలువాతో సన్మానించారు. అనంతరం మహిళా కౌన్సిలర్లకు పాదాభివందనం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.నాగిరెడ్డి, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య తదితరులు ఉన్నారు. మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన మహిళా దినోత్సవాన్ని కాంగ్రెస్, బీజేపీ కౌన్సిలర్లు బహిష్కరించారు. అనంతరం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యానర్‌తో నిరసన తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్, పోత్నక్ ప్రమోద్ కుమార్, తంగళ్లపల్లి రవికుమార్, కౌన్సిలర్లు కవిత, దుర్గాభవాణి, నజీమానస్రీన్, హేమలత, నర్సింహ, వెంకటేశం, వెంకటేష్ పాల్గొన్నారు.

వైఎస్సార్ టీపీ ఆధ్వర్యంలో..

వైఎస్సార్ టీపీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర పౌర సంబంధాల అధికారిని ఇక్రత్ జహాన్‌ను ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అతహర్ సన్మానించారు. కార్యక్రమంలో మహిళ జిల్లా అధ్యక్షురాలు కరుణం పద్మ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు రమేష్, పట్టణ అధ్యక్షుడు సాయినివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో..

బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

పట్టణంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా కౌన్సిలర్లను సన్మానించారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు తంగళ్లపల్లి రవికుమార్, పచ్చల జగన్‌మోహన్, సలావుద్దీన్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట : మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధాహేమేందర్‌గౌడ్ అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని మహిళ కౌన్సిలర్లకు, పారిశుద్ధ్య మహిళా కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సీస విజయలక్ష్మి, బబ్బూరి మౌనిక, గుండ్లపల్లి వాణి, గౌళికార్ అరుణ, ముక్కెర్ల మల్లేష్, కోఆప్షన్ సభ్యులు పద్మ, పెంటయ్య, రిజ్వానా, మున్సిపల్ మేనేజర్ నరేష్‌రెడ్డి, స్వాతి, బాలరాజుగౌడ్, ఆంజనేయులు, శ్రీనివాస్ తదితరులున్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని వంగపల్లి గ్రామంలోని స్వామి వివేకానంద కళాశాలలో మహిళా దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు అంతకుముందు, కళాశాల ప్రిన్సిపాల్‌ను, మహిళా అతిథులను కళాశాల బృందం, ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో స్వామి వివేకానంద ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ కె. హేమమాళిని, డైరెక్టర్ ఉదయ్ కుమార్ రెడ్డి, ఎల్ ఎమ్ గిరి, వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

చౌటుప్పల్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, చండూరు ఎంపీపీ పల్లె కల్యాణి, కౌన్సిలర్లు ఎండీ.బాబాషరీఫ్, బండమీది మల్లేష్, కామిశెట్టి శైలజ, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ట్రస్ట్ ప్రతినిధులు డాక్టర్ ఉజ్జిని మంజుల, శ్రీలత, వనం మమత, సంధ్య, మల్లికార్జున, స్కూల్ కరస్పాండెంట్ మారేపల్లి మల్లారెడ్డి, మురళి, బొంగు జంగయ్య, బడుగు శ్రీరాములు, గోవర్ధన్‌చారి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం పలువురు మహిళలను సన్మానించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మమత, కౌన్సిలర్ మోటి రాజు రజితరాజు, కోఆప్షన్ సభ్యురాలు నుస్రత్ సుల్తానా షరీఫ్, ఎస్‌బీఐ బ్యాంకు మేనేజర్ నిహారిక తదితరులు పాల్గొన్నారు. పట్టణ కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కేక్ కట్ చేసి సంబరాలను జరుపుకున్నారు. కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ వంగూరి పాండు, ప్రిన్సిపల్ విశ్వనాథం, స్వాతి, సంధ్యారాణి, శైలజ, లలిత, లావణ్య, సుమలత, మమత, స్వాతి పాల్గొన్నారు. అలాగే బోధిధర్మ యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళలను సన్మానించారు. కార్యక్రమంలో సీత భాస్కర్, సంధ్య, రామకృష్ణ, కిరణ్, నగేశ్ పాల్గొన్నారు.

మోత్కూరు : మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, ఎంపీపీ రచ్చ కల్పనర్సింహా రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో, మండలంలోని పాటిమట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలను సన్మానించిరు. కార్యక్రమంలో కమిషనర్ శ్రీకాంత్, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటయ్య, కౌన్సిలర్లు కవిత, శిరీష, మల్లమ్మ, రజిత, విజయ, సుజాత, కోఆప్షన్ సభ్యులు ఆనందమ్మ, సుల్తానాభేగం, ప్రధానోపాధ్యాయులు అగ్గిరాములు పాల్గొన్నారు.

మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో..

మున్సిపల్ కేంద్రంలోని కేఆర్ భవనంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య మండల ప్రధాన కార్యదర్శి తొంట మాధవి, ఉపేంద్ర, బోడ లక్ష్మి, ప్రతిభ, నల్ల పుష్ప, అయిలమ్మ, ఉమ, మమత, రజియా, పిచ్చమ్మ, జాంగీరమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

బీబీనగర్: బీబీనగర్ గ్రామ పంచాయతీ మహిళా కార్మికులను బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా టైగర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పంజాల సురేష్‌గౌడ్ ఆధ్వర్యంలో చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గోళి ప్రణీతాపింగళ్‌రెడ్డి, సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్, మండల కోఆప్షన్ సభ్యులు అక్బర్, వార్డు సభ్యులు బెండ ప్రవీణ్ పాల్గొన్నారు.

వలిగొండ : మండలకేంద్రంలోని గాయత్రి పాఠశాలలో బుధవారం జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తవుటం నరహరి, మురళీధర్ రెడ్డి, కొంతం భిక్షపతి, పాలకూర వెంకటేశం, ఆంజనేయులు, నవీన్ రెడ్డి దయాకర్ రమేష్ బాలరాజు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మండలంతో పాటు పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. పారుపల్లిలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మహిళా ప్రజా ప్రతినిధులను, అధికారులను సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, గ్రంథాలయ సంస్థ జిల్లా డైరెక్టర్ మేడి రామనర్సయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, ఎంపీటీసీ యాస కవిత, బీసు ధనలక్ష్మి, భిక్షపతి, రమేష్ గౌడ్, మాజీ ఎంపీపీ కాంబోజు భాగ్యశ్రీ, సర్పంచ్‌లు రాములమ్మ, మాధవి, అరుణ, రాజమణి, శశికళ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండల వ్యాప్తంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ పద్మ సుందరి, ఎంపీడీఓ సరిత పాల్గొన్నారు .

మోటకొండూర్: మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నవనీత, గీత, అరుణ, వీణా, శైలజా, అలివేల పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండల పరిధిలోని వీరారెడ్డిపల్లిలో మహిళ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ జక్కుల శ్రీవాణివెంకటేష్, వీఓఏలు శ్రీరాములు, యాదగిరి, కల్పన, సత్యలక్ష్మి, లత, మంజుల, నాగమణి, విజయ, కనకమ్మ, మాధవి, రజిత, బాలమణి, కళ్యాణి, రాములమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బాలమణిని, మండల పరిషత్ సూపరిండెంట్ హరితాదేవిని, మహిళా ఉద్యోగులను, ప్రజా ప్రతినిధులను సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ జ్ఞాన ప్రకాష్‌రావు, బీఆర్‌ఎస్ మహిళా అధ్యక్షురాలు బాలలక్ష్మి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుమలత, సర్పంచ్ భాగ్యమ్మ, ఎంపీటీసీ శ్రీలత, రాజిరెడ్డి, భాస్కర్ గౌడ్, వెంకటేశ్వర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, గాల్‌రెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్ : కేక్ కట్ చేస్తున్న గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ట్రస్ట్ ప్రతినిధులు



భువనగిరి : మహిళా కానిస్టేబుళ్లను సన్మానిస్తున్న సీఐ వెంకటయ్య, ఎస్సైలు



మోత్కూరు : మున్సిపల్ చైర్‌పర్సన్ సావిత్రిని సన్మానిస్తున్న కౌన్సిలర్లు



ఆత్మకూరు(ఎం) : మహిళలను సన్మానిస్తున్న నాయకులు

వైభవంగా లక్ష్మీనారాయణస్వామి రథోత్సవం



భూదాన్‌పోచంపల్లి : స్వామివారి రథోత్సవంలో పాల్గొన్న భక్తులు



మోత్కూరు : స్వామి వారి గరుడ సేవలో పాల్గొన్న భక్తులు

భూదాన్‌పోచంపల్లి : మున్సిపల్ కేంద్రంలోని శ్రీ లక్ష్మీనారాయణస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా డ బుధవారం రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రాత్రి చక్రవరిసేవతో బ్రహ్మోత్సవాలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ అంకం యాదగిరి, ధర్మకర్తలు భోగ రఘు, చేరాల ప్రకాశ్, గునిగంటి ఇందిర మల్లేశ్, వనం ఉభయాకర్, ఎడ్ల లింగస్వామి, జానకిరాములు, సురేశ్, అంజయ్య, రామకృష్ణ, చేరాల పద్మనర్సింహ, లక్ష్మీకాంత్, లింగాచారి, నర్సింహ, మహేశ్, గంజి రాజు, కార్తీక్, మహేందర్, హరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని అంగడీ బజార్‌లో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామ ఆలయంలో విగ్రహ, ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహాల ఊరేగింపును అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మహిళా కళాకారుల బృందం, ప్రత్యేక భజనలు, కోలాటాలతో, ఆనందోత్సాహాలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గణపతి పూజ, అఖండ దీప స్థాపన, రుత్విక్‌గరణం, కలశ స్థాపన, యాగశాల ప్రవేశం, అగ్ని ప్రతిష్ఠ, జలాభిషేకం, మంత్ర పుష్ప కార్యక్రమాలు వేద పండితులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు పారునంది సూరిబాబుశర్మ, ఆలయ కమిటీ బద్దం రామనర్సింహారెడ్డి, దంతూరి కృష్ణ, పోచం కన్నయ్య, ఏలె ఉప్పలయ్య పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో గరుడ సేవ

మున్సిపల్ కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి అత్యంత భక్తి శ్రద్ధలతో గరుడ సేవను నిర్వహించారు. రామలింగేశ్వర స్వామి దంపతులను గరుత్మంతుని వాహనంపై అందంగా అలంకరించి పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు.

మున్సిపల్ బడ్జెట్ ఆమోదం పొందేనా?

- నేడు మోత్కూరు మున్సిపల్ సమావేశం
- అసమ్మతి కౌన్సిలర్ల హాజరుపై సందిగ్ధం

మోత్కూరు: మోత్కూరు మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 11గంటలకు బడ్జెట్ ఆమోద సమావేశం నిర్వహించేందుకు యంత్రాంగం సన్నద్ధమైంది. సమావేశానికి ముందే మున్సిపల్‌లో అసమ్మతిపోరు తారాస్థాయికి చేరడంతో బడ్జెట్‌కు ఆమోదం లభిస్తుందా..!లేదా..అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత నెల 28న జరిగిన మున్సిపల్ సాధారణ సమావేశంలో అధికార బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన ఐదుగురు కౌన్సిలర్లు హాజరు కాలేదు. మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రి భర్త మేఘారెడ్డి తమకు ఎలాంటి సమాచారం ఇవ్వట్లేదని, ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్యతోపాటు పలువురు కౌన్సిలర్లు సమావేశానికి దూరంగా ఉన్నారు. ఒకటి చెప్పి మరొకటి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు.. కమిషనర్‌కు వినతిపత్రం అందజేసి సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. దీంతో చైర్‌పర్సన్ సావిత్రి అధ్యక్షతన జరిగిన సమావేశానికి అధికార కౌన్సిలర్లు బి.కళ్యాణ్‌చక్రవర్తి, వనం స్వామి, కూరెళ్ల కుమారస్వామిలు హాజరై కొన్ని పనులు మాత్రమే ఆమోదించారు.

బడ్జెట్ అంచనా రూ.19.35కోట్లు

2023–24 అంచనాల బడ్జెట్ రూ.19.35 కోట్లతో బడ్జెట్‌ను ప్రతిపాదించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వార్డుల్లోని సమస్యలపై పనుల కోసం ప్రతిపాదనలు చేస్తామని బడ్జెట్ సమావేశానికి హాజరై పనులు, బడ్జెట్‌పై సమావేశంలో నిలదీయనున్నట్లు ప్రతిపక్ష కాంగ్రెస్ కౌన్సిలర్లు పేర్కొంటున్నారు. అయితే మున్సిపల్ బడ్జెట్ సమావేశానికి అసమ్మతి కౌన్సిలర్లు హాజరై బడ్జెట్‌కు ఆమోదం తెలుపుతారా అనే చర్చ జోరుగా సాగుతుంది. సమావేశానికి హాజరు కానున్న ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ సమక్షంలో అసమ్మతి కౌన్సిలర్లు ఏ విధంగా వ్యవహరించనున్నారో అనే విషయంపై సర్వత్రా ఆసక్తి గొలుపుతోంది.

వేములకొండ గ్రామాన్ని మండలం చేయాలి



నిరసన తెలుపుతున్న నాయకులు

వలిగొండ : మండలంలోని వేములకొండను మండలం చేయాలని ఎంపీటీసీ సామ రాం రెడ్డి అన్నారు. బుధవారం అఖిలపక్షం ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో బోడ లక్ష్మీ బాలయ్య, ఆకుల వెంకన్న, బోధ సుదర్శన్, గడ్డం భిక్షపతి, ఎలగందుల రవీందర్, మంటిపెల్లి రమేష్, కాడిగాళ్ల రామ నర్సింహ, మోహన్, రామలక్ష్మయ్య, సుజనా,సునీత,లలిత, అంజమ్మ పాల్గొన్నారు.

డ్రెయినేజీ నిర్మాణ పనుల పరిశీలన

భువనగిరి : పట్టణంలోని సమ్మద్ చౌరస్తా నుంచి జంఖానగూడెం చౌరస్తా వరకు చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణ పనులను బుధవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పరిశీలించారు. నిర్మాణ పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పట్టణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శి ఏవీ కిరణ్‌కుమార్, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, జలీల్, హరికిషన్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణానికి భూమి పూజ

ఆలేరురూరల్ : మండలంలోని శ్రీనివాస్‌పురం గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణానికి బుధవారం సర్పంచ్ వడ్ల నవ్యశోభన్‌బాబు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చౌడబోయిన రాధికమహేందర్, వార్డు సభ్యులు వడ్ల లక్ష్మి, సత్యనారాయణ, పాండరి, ఎల్లయ్య, నర్సయ్య, కనకయ్య, అంజయ్య పాల్గొన్నారు.

ఏకలవ్యుడి ఆశయసాధనకు కృషిచేయాలి

గుండాల : ఏకలవ్యుడి ఆశయసాధనకు కృషిచేయాలని తెలంగాణ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు కుతాడి సురేష్ అన్నారు. మండలంలోని బండ కొత్తపల్లి గ్రామంలో బుధవారం ఏకలవ్యుడి విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోపాల్‌దాస్ భిక్షమమ్మ, కార్యదర్శి యాదగిరి, కుతాడి అంజన్‌కుమార్, శ్రీధర్, ఉప సర్పంచ్ పారుపల్లి లక్ష్మయ్య, బొబ్బిలి సోమిరెడ్డి, బండ సునీల్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, యాకన్న, ఆంజనేయులు పాల్గొన్నారు.

షర్మిలను అరెస్టు చేయడం తగదు

భువనగిరిటౌన్ : వైస్ షర్మిలను అరెస్టు చేయడం తగదని వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అతహర్ అన్నారు. వైఎస్సార్ టీపీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అరెస్టును నిరసిస్తూ బుధవారం వైఎస్సార్‌టీపీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు రమేష్, పట్టణ అధ్యక్షుడు సాయినివాస్, ఆమెర్, సోహైల్, సరిత, విక్కీ, వహీమ్ పాల్గొన్నారు.

'ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని విమర్శిస్తే సహించం'

భువనగిరిటౌన్ : ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని విమర్శిస్తే సహించేది లేదని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. బుధవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద పలువురు కాంగెరస్ నాయకులు నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో గోద రాహుల్, ప్రదీప్, సందీప్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

అణచివేతకు వ్యతిరేకంగా మహిళలు పోరాడాలి



భువనగిరిటౌన్: జెండా ఆవిష్కరిస్తున్న సబిత

భువనగిరిటౌన్ : శ్రమ దోపిడీకి అణచివేతకు వ్యతిరేకంగా మహిళలు పోరాడాలని తెలంగాణ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సోమన సబిత అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయం ఆవరణలో మహిళా సమాఖ్య జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకురాలు పూజిత, శారధ, ముత్యాలమ్మ, శాంతమ్మ, శోభ, భాగ్యమ్మ పాల్గొన్నారు.

మహిళల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు

యాదగిరిగుట్ట: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల హక్కులను కాలరాస్తున్నాయని మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జంగమ్మ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని సీపీఐ కార్యాలయం వద్ద ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జెండాను బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ , మండల ప్రధాన కార్యదర్శి ఆరె పుష్ప, సీనియర్ నాయకురాలు మూనుకుంట్ల నర్సమ్మ, విజయలక్ష్మీ, భాగ్యమ్మ, భారతమ్మ, లలిత, పద్మ, వీరమణి, సుశీల తదితరులున్నారు.

మోటకొండూర్: మండలంలోని ఇక్కుర్తి గ్రామంలో పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ గ్రామిక మహిళా పోరాట దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆర్ సీత, దడిగ ప్రమీలా, చిరబోయిన లక్ష్మీ, స్వప్న, పారిజాత, ఓరుగంటి లక్ష్మీ, చికిలం లక్ష్మి, యాదమ్మ, అలివేల పాల్గొన్నారు.

మహిళలపై దాడులను అరికట్టాలి

సంస్థాన్ నారాయణపురం: మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని సీపీఐ మహిళా విభాగం మండల కార్యదర్శి కందుల లింగమ్మ అన్నారు. బుధవారం సీపీఐ మహిళా విభాగం సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో మారగోని అనురాధ, దుబ్బాక రేణుక, బైకని పద్మ, లక్ష్మమ్మ, సుశీల తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ బండి సంజయ్‌ను కలిసిన అఖిలపక్ష నాయకులు

యాదగిరిగుట్ట: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌ను కొనసాగించేందుకు సహకరించాలని కోరుతూ పలువురు అఖిల పక్ష నాయకులు బుధవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్‌ను బుధవారం కలిసి విన్నవించారు. సంజయ్‌ను కలిసిన వారిలో రచ్చ శ్రీనివాస్, బబ్బూరి శ్రీధర్, ఆంజనేయులు, అచ్చయ్య, నరేష్‌కుమార్, సతీష్‌రాజ్, రంగ రేఖ తదితరులు పాల్గొన్నారు.

వరద కాలువ పరిశీలన

చౌటుప్పల్ : మండల పరిధిలోని దండుమల్కాపురం గ్రామంలోని లక్కారం ఫీడర్ ఛానల్ వరద కాలువను బుధవారం లక్కారం గ్రామస్తులు పరిశీలించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కొయ్యడ సైదులుగౌడ్, మాజీ సర్పంచ్ పాశం సంజయ్‌బాబు, గ్రామస్తులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, పాశం రఘుపతి, రాచకొండ చిరంజీవి ఉన్నారు.